www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి / YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 / VOLUME : 1 | సంచిక: 295 / ISSUE : 295 | ఆదివారం, 22 మార్చి, 2026 / SUNDAY, MARCH 22, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి / EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 / PAGES : 8 | వెల: 5-00 / RS : 5-00

## ఫలించని బుజ్జగింపులు


2 లో..



ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా

## అమలు కాలేదు

- ఆరు గ్యారంటీల చట్టబద్ధతను అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
- బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ భేటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ఫైల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని మిగతా 2లో..

భద్రాచలం ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా అభివృద్ధి

# పనులు చేపట్టాలి

## వచ్చే గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ అభివృద్ధి పనులు జరగాలని ఆదేశం

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో పనులు పూర్తి చేయాలి
- సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ సహజత్వానికి ఏమాత్రం భంగం కలగకుండా అభివృద్ధి పనులు పూర్తిగా ఆగమ శాస్త్రానుసారం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితో పాటు మంత్రులు ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. ఆగమశాస్త్రానుసారం అభివృద్ధి పనుల నిర్వహణ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు మిగతా 2లో..





# నేడు నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు తుమ్మల, పొన్నం


నంగునూరు, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:

నర్మెటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ పర్యవేక్షించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో హెలిప్యాడ్ పరిశీలించిన మంత్రులు పోలీసులకు పలు సూచనలు చేశారు. అక్కడి నుండి నేరుగా కర్మాగారం ప్రారంభోత్సవం చేసే ప్రదేశానికి వెళ్లి అక్కడ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన 150 స్టాల్ లను పరిశీలించారు. ముఖ్యమంత్రి స్టాల్ లు పరిశీలించి ఆయిల్ రిఫైనరీ కి శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని పరిశీలించారు అక్కడి నుండి సభ స్థలి లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ లో ఆయిల్ ఫామ్ అభివృద్ధి చేయడానికి తాను స్వయంగా ఆయిల్ మిగతా 2లో..

# చికెన్ @400

- సామాన్యుడికి భారంగా కోడికూర
- ఒక్కరోజే రూ.70 వరకూ పెరిగిన ధర
- నాటుకోడి రూ.800 వరకు చేరిన వైనం

తెలుగు రాష్ట్రాలలో మాంసం ప్రియులకు పెరుగుతున్న చికెన్ ధరలు షాక్ ఇస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో విపరీతంగా చికెన్ ధరలు పెరగడంతో సామాన్యులు చికెన్ కొనుగోలు చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు. రంజాన్ పండుగతో పాటు, శుభకార్యాల సీజన్ కూడా కావడంతో చికెన్ కు గిరాకీ విపరీతంగా పెరుగుతుంది. అంతేకాదు ఎండాకాలం కావడంతో చికెన్ ఉత్పత్తి కూడా తగ్గడంతో డిమాండ్ కు తగ్గట్టుగా సరఫరా లేక చికెన్ ధరలు పెరిగాయి. బాగా పెరిగిన చికెన్ ధరలు హైదరాబాద్ మార్కెట్లో కిలో స్కిన్ లెస్ చికెన్ ధర నిన్నటి వరకు 320 రూపాయలుగా ఉండగా, నేడు ఒక్కసారిగా 30 రూపాయలు పెరిగి 350 రూపాయలకు చేరింది. నాటుకోడి ధరలు కేజీకి ఏకంగా ఎనిమిది వందల రూపాయల వరకు పలుకుతున్నాయి. ఇక ఈ ధరల పెరుగుదల వినియోగదారులకు భారంగా మారింది.



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:

తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ప్రియులకు ఆదివారం భోజనం భారంగా మారబోతోంది. నిన్నటి వరకు సాదాసీదాగా ఉన్న కోడి మాంసం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. కేవలం ఒక్క రోజులోనే భారీగా ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఏపీలో నిన్నటి కంటే ఈరోజు ఏకంగా రూ.70 అదనంగా పెరగడం గమనార్హం. విజయవాడలో స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ.380 నుండి రూ.400 వరకు పలుకుతోంది. హైదరాబాద్ లో కిలో చికెన్ రూ. 340 నుండి రూ. 350 మధ్య విక్రయిస్తున్నారు. అసలు దీని ధర అడిగితేనే గుండె జారిపోయేలా ఉంది. కిలో నాటుకోడి ఏకంగా రూ. 800 పలుకుతోంది. మిగతా 2లో..

రంజాన్ వేళ జెరూసలెంను

# తాకిన ఇరాన్ క్షిపణి

- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులు
- 22వ రోజుకు చేరిన అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం




పవిత్ర ఈద్ అల్-ఫితర్ రోజున.. ఇరాన్ క్షిపణి జెరూసలెంలోని అల్-అక్సా మసీదుకు సమీపంలో దాడి చేసింది. ముస్లింలు, క్రైస్తవులు, యూదులకు అత్యంత పవిత్రమైన స్థలాలకు వందల మీటర్ల దూరంలో జరిగిన ఈ దాడిని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేస్తూ.. ఈద్ అల్-ఫితర్ సందర్భంగా జెరూసలెంలో అత్యంత పవిత్ర స్థలాలకు కొన్ని వందల మీటర్ల దూరంలో ఇరాన్ క్షిపణి పడింది. ముల్లాలు తమను తాము మతవాదుల గా చెప్పుకునే ప్రభుత్వ నిజ స్వరూపం ఇదే అని వివరించింది.


మిగతా 2లో..

# బడ్జెట్ మొత్తం మోసం

- బడ్జెట్‌లో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం చేయలేదు
- ఈ బడ్జెట్‌లో సకల జనులకు మొండిచెయ్యి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అంకెల గారడీ, మాటల గారడీ తప్ప పేదల పట్ల చిత్తశుద్ధి లేదు.. ఆరు గ్యారంటీల ఊసే లేదు
- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో అత్యంత పెద్ద ఫ్రాడ్
- మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఊసే లేదు
- 15 వేల రైతు భరోసా గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

2 లో..




2 లో..

జియాగూడలో అక్రమ సమోసా

## తయారీ

- తయారీ కేంద్రంపై దాడి చేసిన సిటీ పోలీస్ టాస్క్ ఫోర్స్
- రూ.5లక్షల విలువైన అపరిశుభ్ర ఆహార నిల్వలు సీజ్
- నిందితుడి అరెస్ట్


2 లో..

## కమర్షియల్ గ్యాస్ సరఫరా 20శాతం పెంపు

- పలు రాష్ట్రాలకు కేంద్ర పెట్రోలియం సహజ వాయువుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ లేఖ
- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం

# ఫలించని బుజ్జగింపులు

- జీవన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయం
- మంతనాలు జరిపిన మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- సుమారు గంటన్నరకు పైగా భేటీ
- పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి ఆదేశాలను ఖాతరుచేయని జీవన్‌రెడ్డి

**కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:**

దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్రను పోషించిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని దారికి తెచ్చుకునేందుకు అధికార పార్టీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. పార్టీ ఫిరాయింపులు, వలస నేతల ప్రాధాన్యతపై రగిలిపోతున్న జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రుల బృందం రంగంలోకి దిగింది. ఈ ఉదయం ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపును కూడా తిరస్కరించిన జీవన్ రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయన ఇంటికి వెళ్లారు.



మీడియాను లోపలికి అనుమతించకుండా, అల్పాహారం చేస్తూ సుమారు గంటన్నర పాటు జీవన్ రెడ్డితో వీరు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

**మంత్రుల బుజ్జగింపులు - తగ్గని జీవన్ రెడ్డి**

జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయనతో గంటల తరబడి చర్చలు జరిపారు. పార్టీలో మీ ప్రాధాన్యత తగ్గదు, తగిన గుర్తింపు ఇస్తాం అని మంత్రులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, ఆయన మనసు మార్చుకోలేదని తెలుస్తోంది. తన సొంత కేడర్‌కు అన్యాయం జరుగుతున్నప్పుడు పదవుల్లో కొనసాగడం వృథా అని ఆయన మంత్రుల వద్ద కుండబద్దలు కొట్టినట్లు సమాచారం. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీ నిష్ఫలమైందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు జీవన్ రెడ్డిపై కన్నేశాయి. అటు బీఆర్ఎస్ , ఇటు బీజేపీ ఆయనను తమ పార్టీలోకి ఆహ్వానించేందుకు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో జీవన్ రెడ్డి టచ్‌లోకి వెళ్లారని, 25న రాజీనామా చేసిన వెంటనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ ద్వారా గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ కూడా జీవన్ రెడ్డి సీనియారిటీని గౌరవించి, ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. బీజేపీ కూడా ఆయన వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడి కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. కరీంనగర్ రీజియన్‌లో జీవన్ రెడ్డికి ఉన్న పట్టును గమనించి, ఆయనను తమ వైపు తిప్పుకుంటే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తిరుగుండదని కమలనాథులు భావిస్తున్నారు. మొత్తానికి జగిత్యాల రాజకీయాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠను రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా లేదు అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మంత్రుల ముందే తన ఆవేదనను వెళ్లగక్కినట్లు సమాచారం.

సొంత పార్టీ నేతలకు అన్యాయం చేస్తూ, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పెద్దపీట వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రులు ఎంత బతిమాలినా జీవన్ రెడ్డి మెత్తబడినట్లు కనిపించడం లేదని సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీని వీడాలని ఆయన ఇప్పటికే తన నిర్ణయాన్ని తీసేసుకున్నారని తెలుస్తోంది.ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన పదవులకు కూడా జీవన్ రెడ్డి రాజీనామా చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉగాది తర్వాత తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పిన ఆయన, బీఆర్ఎస్ వైపు వెళ్తారా? లేక స్వతంత్రంగా ఉంటారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

## 35వ వార్డులో ఘనంగా రంజాన్ వేడుకలు

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య మార్చి 21:**

సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డులో రంజాన్ వేడుకలు 2026 మార్చి 21న అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం సోదరులు, శవ్వాల్ మాసపు తొలి రోజున ఈద్-ఉల్-ఫితర్ పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ శివారులోని ప్రధాన ఈద్గా మైదానంలో 35వ వార్డుకు చెందిన ముస్లింలు భారీ సంఖ్యలోతరలివచ్చారు. మత పెద్దల ఆధ్వర్యంలో సామూహిక నమాజ్ నిర్వహించి, దేశ సౌభాగ్యం కోసం దువా చేశారు. ఫిబ్రవరి 19న ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం ముగియడంతో,శనివారం ఉదయం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి పండుగ జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. 35వ వార్డు కౌన్సిలర్ మరియు స్థానిక నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ మత సామరస్యానికి, క్రమశిక్షణకు ప్రతీక అని వారు కొనియాడారు. ముందస్తు ఇఫ్తార్ విందులు: పండుగకు ముందు రోజుల్లో వార్డు పరిధిలో పలుచోట్ల ఇఫ్తార్ విందులు నిర్వహించారు. ఇటీవల సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భారీ ఇఫ్తార్ విందులో పలువురు మంత్రులు, స్థానిక నాయకులు పాల్గొని సోదర భావాన్ని చాటారు.



## నీలం మధుకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మహేందర్

**మహేశ్వరం, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:**

మహేశ్వరం గ్రామానికి చెందిన టీఎంపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్, అలాగే మహేశ్వరం గ్రామ యూత్ ప్రెసిడెంట్ స్వర్ణ గంటి ఆకాష్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల గ్రామంలో సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి ముదిరాజ్, ముద్దుబిడ్డ నీలం మధును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, (వార్తా వేదిక సూర్య)-మార్చి 21:**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం మిన్నంటాయి. ముస్లిం సోదరులు ఉదయాన్నే స్థానిక ఈద్గా వద్దకు ముస్లింలు చేరుకుని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత సామరస్యాన్ని ఐక్యతను చాటే పర్వదినం పవిత్ర రంజాన్ అని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాహ్కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బద్రి గాలయ్య, చింతల ఉమామహేశ్వరి సాయిలు ,పిల్లలమరి మధుసూదన్, ఎండి హను బాయ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ బాబా షరీఫ్, ఎండి కరీం,పెద్దగొని రమేష్ గౌడ్, ఎండి ఎజాస్,వహీద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా

## అభివృద్ధి పనులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించి, అందుకు సంబంధించిన అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని పుష్కర ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి పనులు జరగాలని చెప్పారు. 2027 మార్చి 31 నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరగాలని సూచించారు. పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు కూడా ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి గారు, బలరాం నాయక్ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జియాగూడలో అక్రమ సమోసా తయారీ

- తయారీ కేంద్రంపై దాడి చేసిన సిటీ పోలీస్ టాస్క్ ఫోర్స్
- రూ.5లక్షల విలువైన అపరిశుభ్ర ఆహార నిల్వలు సీజ్
- నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:**

హైదరాబాద్‌వాసులు ఇష్టమైన చిరుతిండి సమోసా వెనుక దాగి ఉన్న భయంకరమైన నిజం వెలుగులోకి వచ్చింది. పైన కరకరలాడుతూ, లోపల రుచిగా అనిపించే సమోసాలు వాస్తవానికి కుళ్లిపోయిన పదార్థాలతో తయారవుతున్నాయే షాకింగ్ నిజాన్ని కుల్సుంపురా పోలీసులు బయటపెట్టారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అపరిశుభ్ర వాతావరణంలో కల్తీ పదార్థాలతో సమోసాలు తయారు చేస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్సై నర్సింహ తన టీంతో కలిసి జియాగూడ బైపాస్ రోడ్డులోని మూసీ తీరంలో ఉన్న ఒక షెడ్డుపై ఆకస్మిక దాడి చేశారు. గోల్కొండకు చెందిన అబ్దుల్ రషీద్ (73)అనే వ్యక్తి ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కి ఇక్కడ సమోసాలు తయారీ సాగుతోంది. కేవలం లాభార్జనే ధ్యేయంగా పెట్టుకున్న నిర్వాహకుడు ఐదారుగురు కార్మికులతో కలిసి ఈ అక్రమ కేంద్రాన్ని నడుపుతున్నాడు. పోలీసుల తనిఖీల్లో వెలుగు చూసిన దృశ్యాలు అధికారులనే విస్మయానికి గురి చేశాయి. సిటీ పోలీస్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్), కుల్సుంపురా పోలీసుల సమన్వయంతో జియాగూడలోని ఒక అక్రమ ఆహార తయారీ కేంద్రంపై మెరుపు దాడి చేసి, దానిని సీజ్ చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు, 20-03-2026 సాయంత్రం సుమారు 18:00 గంటలకు, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ నేతృత్వంలోని బృందం, కుల్సుంపురా స్థానిక పోలీసులు మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కలిసి జియాగూడలోని ఎస్.బి.ఐ గార్డెన్ ఎదురుగా ఉన్న ఇంటి నంబర్ 13-4-582/A/B/30 ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సదరు తయారీ కేంద్రం ఎటువంటి FSSAI లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ లేదా ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడు అబ్దుల్ రషీద్ (73 ఏళ్లు) అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో, కుళ్ళిపోయిన గుడ్లు మరియు పదేపదే మరిగించిన నూనెను ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా సమోసాలను తయారు చేస్తున్నట్లు తేలింది.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు అనితసురేష్

- ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచన
- ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కృషి, సామాజిక న్యాయం, ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తా: యేకుల అనితసురేష్

**దేవరకొండ, (వార్త వేదిక సూర్య)-మార్చి 21:**

నల్గొండ జిల్లా స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ (డిలీవీఎంసీ ) నూతన సభ్యురాలిగా ప్రభుత్వం నియమించిన యేకుల అనితసురేష్ శనివా రం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు మరియు ఈ ప్రక్రియలో సహకరించినందుకు ఎమ్మెల్యే కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ అనిత సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంలో ఈ కమిటీ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ''ప్రభుత్వం సమాజం లో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ కమిటీల ను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, అట్టడుగున ఉన్న ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని నిరంతరం పర్యవేక్షించాలి'' అని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశాల్లో వాటిని ప్రస్తావించి, ప్రభుత్వ పథకాలు మరియు పరిహారం బాధితులకు సకాలంలో అందేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం యేకుల అనిత సురేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ''ప్రభుత్వం కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తాను. జిల్లాలో సామాజిక వివక్షత లేని సమాజం కోసం, సామాజిక సామరస్యం పెంపొందించడం కోసం నా వంతు కృషి చేస్తాను'' అని ఆమె అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడటమే తన ప్రథమ ప్రాధాన్యత అని, ప్రజలకు మరియు జిల్లా యంత్రాంగానికి మధ్య ఒక బలమైన వారధిలా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు మరియు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

## బడ్జెట్ మొత్తం మోసం

- బడ్జెట్‌లో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం చేయలేదు
- ఈ బడ్జెట్‌లో సకల జనులకు మొండిచెయ్యి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అంకెల గారడీ, మాటల గారడీ తప్ప పేదల పట్ల చిత్తశుద్ధి లేదు.. ఆరు గ్యారంటీల ఊసే లేదు
- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో అత్యంత పెద్ద ఫ్రాడ్
- మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఊసే లేదు
- 15 వేల రైతు భరోసా గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, (వార్తా వేదిక సూర్య)-మార్చి 21:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా బడ్జెట్‌లో మొత్తం మోసం చేశారు అని బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, 'అభయహస్తం' మేనిఫెస్టోతో ప్రజలను నమ్మబలికి ఓట్లు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ప్పటికీ ఆ హామీలకు చట్టబద్ధత కల్పించకుండా, నిధులు కేటాయించకుండా ప్రజలను వంచిస్తోంది అని ఆయన తెలిపారు. "జేమ్స్ బాండ్‌ల మాదిరిగా బాండ్ పేపర్లు రాసిచ్చి, 100రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా 'గ్యారెంటీ' అన్న మాట లేకుండా, 'డిక్లరేషన్' అన్న మాట లేకుండా ప్రతి వర్గాన్ని వంచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల చెవిలో పువ్వులు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.బడ్జెట్ లో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.ఈ బడ్జెట్ లో సకల జనులకు మొండిచెయ్యి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.అంకెల గారడీ, మాటల గారడీ తప్ప పేదల పట్ల చిత్తశుద్ధి లేదు అని ఆయన తెలిపారు.ఆరు గ్యారంటీల ఊసే లేదు అని అన్నారు.కేవలం కుంభకోణాల కోసమే ఈ బడ్జెట్ పెట్టుకున్నరు అని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీల అమలు ఫైలు పైన సంతకం,గ్యారంటీల గారడీతో నాలుగు కోట్ల మందికి టోపీ పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు.ప్రపంచ ఎన్నికల చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టో అత్యంత పెద్ద ఫ్రాడ్ అని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు 840 రోజులు గడిచిపోయాయి కానీ అర గ్యారంటీ కూడా అమలు కాలేదు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇస్తామన్న 2,500 ల ఊసే లేదు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 15 వేల రైతు భరోసా గురించి బడ్జెట్ లో ప్రస్తావనే లేదు అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో ఆరు గ్యారంటీలు అడగడం లేదు అనడం విడ్డూరం అని ఆయన అన్నారు.నా వెంట పోలీసులు లేకుండా రా అన్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు అని ఆయన అన్నారు.నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు.ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ. 24,000లో, సంవత్సరానికి రూ. 12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ. 4,000 చొప్పున మొత్తం రూ. 54,000 బాకీ ఎక్కడ అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా 20 వేల కోట్లకు మించకుండా కేటాయించడాన్ని ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న రూ. 4,000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు 18 ఏళ్లు నిండిన కోటి 58 లక్షల మందికి ఇస్తామని చెప్పిన రూ. 2,500 మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 లక్షల దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్ హామీ అమలు చేయాలన్నారు.రైతులకు రైతు భరోసా పేరుతో రూ. 15,000 ఇస్తామని చెప్పి, ఇప్పటికే ఉన్న రైతుబంధునే అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. సంక్రాంతికి రావాల్సిన డబ్బులు ఉగాది దాటినా రాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు.ఉద్యోగాల విషయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 11,900 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, ఇది యువతను మోసం చేయడమేనని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ నేనావత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్,బిఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కౌన్సిలర్లు విరమోని అంజి గౌడ్, కేతావత్ రుప్లా నాయక్, పొట్ట మురళి, పొట్ట మధు,బొడ్డుపల్లి కృష్ణ, ఇమ్రాన్ ,ముదిగొండ హరిదాస్,జైపాల్, అంజి,తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా అమలు కాలేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ఫైల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బడ్జెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## చికెన్ @400

(మొదటి పేజీ తరువాయి)

అంటే దాదాపు మటన్ ధరతో పోటీ పడుతోంది.వ్యాపారులు మరియు పౌల్ట్రీ రైతుల విశ్లేషణ ప్రకారం ఈ పెరుగుదల వెనుక ఐదు కీలక కారణాలు ఉన్నాయి. తీవ్రమైన ఎండల వల్ల కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. దీంతో మార్కెట్‌లోకి రావాల్సిన సప్లై గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం రంజాన్ పండుగ కావడంతో చికెన్ వినియోగం విపరీతంగా పెరిగింది. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ రెట్టింపయింది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగాయి. అలాగే కోళ్లకు వేసే దానా ధరలు కూడా పెరగడంతో పౌల్ట్రీ రైతులు రేట్లు పెంచక తప్పడం లేదు. 11.01 లక్షల టన్నులకు మాంసం వినియోగం తెలంగాణ రాష్ట్రంలో ధరలు పెరుగుతున్నప్పటికీ మాంసాహార వినియోగం చాలా ఎక్కువగా ఉంది. తెలంగాణ సామాజిక ఆర్థిక నివేదిక 2026లో తెలంగాణ రాష్ట్రంలో మాంసం వినియోగం 2013-14 ఆర్థిక సంవత్సరంలో కేవలం 2.30 లక్షల టన్నులు ఉండగా, 2024- 25 నాటికి అది అద్భుతంగా 11.01 లక్షల టన్నులకు చేరుతుందని వెల్లడించింది.

## కమర్షియల్ గ్యాస్ సరఫరా 20శాతం పెంపు

**న్యూఢిల్లీ:** కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పలు రాష్ట్రాలకు కేంద్ర పెట్రోలియం సహజ వాయువుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. రాష్ట్రాలకు అదనంగా మరో 20శాతం కమర్షియల్ గ్యాస్ అందించనున్నట్లు ప్రకటించారు. ఈనెల 23వ తేదీ నుంచి అదనంగా 20 శాతం కమర్షియల్ గ్యాస్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల 10శాతం కమర్షియల్ గ్యాస్ సరఫరాను కేంద్రం పెంచిందని నీరజ్ మిట్టల్ స్పష్టం చేశారు. తాజాగా మరోసారి 20 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హోటల్స్, రెస్టారెంట్లు, దాబాలకు గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను సూచించారు. పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్, పాడి పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా స్థానిక సంస్థలతో నడిపించే రాయితీ క్యాంటీన్లు, అవుట్‌లెట్లు, కమ్యూనిటీ కిచెన్‌లకు సరఫరా అయ్యేలా చూడాలని ఆయా రాష్ట్రాలకు నీరజ్ మిట్టల్ సూచించారు.

## రంజాన్ వేళ జెరూసలెంను తాకిన ఇరాన్ క్షిపణి

**జెరూసలెం:** పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం 22వ రోజుకు చేరింది. ఇజ్రాయెల్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా ప్రతిస్పందిస్తోంది. మరోవైపు చమురు ధరలు పెరుగుతున్నాయి. ధరలను నియంత్రించడానికి అమెరికా కొన్ని ఆంక్షలను సడలించింది. రంజాన్ వేళ, ఓ ఇరాన్ క్షిపణి ఇజ్రాయెల్‌లోని జెరూసలెంలో పడింది. పాత నగరంలోని అల్ అక్సా మసీదుకు సమీపంలోనే ఇది జరిగింది. దీంతో మసీదులో ప్రార్థనలు చేసేందుకు ఎవరినీ అనుమతించలేదు. ఫలితంగా ముస్లింలు గేట్ల బయటే ప్రార్థనలు చేయాల్సి వచ్చింది. రంజాన్ వేళ జెరూసలేంలో దాడులు జరగడం గత ఆరు దశాబ్దాల కాలంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ముస్లింలు, క్రైస్తవులు, యూదుల పవిత్ర స్థలాలకు కొద్ది దూరంలోనే ఇరాన్ క్షిపణి దాడి చేసిందని, ఇది ఆ దేశ నేతల స్వభావాన్ని తెలియజేస్తోందని ఆరోపిస్తూ దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

## నేడు నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ఫామ్ రైతుగా ఫ్యాక్టరీ నిర్మాణానికి పూర్తిక కార్యదీక్షత చేపట్టారు స్వయంగా చాలసార్లు ఫ్యాక్టరీ పరిశీలించారు. గుజరాత్ లో పాల కు కురియన్ మాదిరి ఆయిల్ ఫామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు. అయిల్ ఫామ్ సాగు తో కోతుల బెడద ఉండదు వర్షాలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఉత్తర తెలంగాణ కు ఈ ఫ్యాక్టరీ ఆయిల్ ఫామ్ సాగు చేసిన వారికి ప్రధాన కేంద్రంగా ఉండబోతుంది. నేడు ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తారు. రిఫైనరీ కి శంకుస్థాపన చేస్తారు రైతులంతా ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలి దీని ద్వారా ఎలాంటి నష్టాలు లేకుండా లాభాలు ఉంటాయి. గంటకు 30 టన్నుల నుండి 180 టన్నుల క్రషింగ్ కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంది. ఆయిల్ ఫామ్ కి బ్రాండ్ అబాసిటర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ నడిగడ్డ సిద్దిపేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయబోతున్నారు. ఆయిల్ ఫామ్ 30 జిల్లాలో గత 4-5 సంవత్సరాలుగా ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు వచ్చారు 30 జిల్లాలో ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చాయి. సిద్దిపేట జిల్లాలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ముఖ్యంగా ఉండబోతుంది. శనివారం వ్యవసాయ శాఖ మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కి చేశాను 32 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పడింది. 2024 జనవరి లో టెండర్లు పిలవడం జరిగింది తరువాత డిసెంబర్ వరకు ఆ టెండర్లు జరిగాయి 300 కోట్లు ఈ ఫ్యాక్టరీ కి ఖర్చు చేయడం జరిగింది 30 టన్నుల నుండి 120 టన్నుల వరకు దీని సామర్థ్యం ఉంది. అతి తక్కువ సమయంలో కేవలం 16 నెలల్లోనే పూర్తి చేసిన దేశంలోనే మొదటి ఫ్యాక్టరీ.. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి అవకాశం ఉంది గతంలో రాష్ట్రంలో ఎక్కడ సాగు చేసిన దానిని అశ్వారావుపేట కి తీసుకెళ్లాల్సి వచ్చేది అందుకే సిద్దిపేట జిల్లాలో తక్కువ సమయంలో ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయడం జరిగింది. ఇక్కడే వచ్చే వెస్టేజెస్ తో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది..ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నాం ఇక్కడే స్వతంత్రముగా ఆయిల్ రిఫైనరీ ప్రారంభిస్తున్నాం. ఇక్కడి నేరుగా విజయ బ్రాండ్ ద్వారా లబ్ధిదారులకు ఆయిల్ వస్తుంది గెల అమ్మిన మూడు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు వస్తాయి. తెలంగాణ లో ఎక్కడ ఆయిల్ ఫామ్ సాగు చేసిన ఆయిల్ ఉత్పత్తి ఇక్కడి నుండే జరుగుతుంది. మలేషియా కంటే కూడా మన దగ్గర అధిక ఆయిల్ ఇక్కడి నుండే వస్తుంది ఏ వాతావరణంలో అయినా ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని అన్నారు.

సంపుటి 1 సంచిక 295 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ ఆదివారం, మార్చి 22, 2026 ||




# రంజన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డా.సామల హేమ



**సికింద్రాబాద్, మార్చి 21(వార్త వేదిక సూర్య)**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల చిలకలగూడ ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల అనంతరం అక్కడికి హాజరైన ముస్లిం సోదరులతో ఆత్మీయంగా మాట్లాడి, రంజాన్ పండుగ యొక్క ఆధ్యాత్మికత, నియమ నిష్ఠలు, పరస్పర ప్రేమ, సేవా భావం వంటి విలువలను కొనియాడారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ పండుగ ఎంతో ముఖ్యమైనదని ఆమె పేర్కొన్నారు. అనంతరం మైనారిటీ నాయకుల ఆహ్వానం మేరకు వారి నివాసాలకు వెళ్లి, అక్కడ జరుగుతున్న రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పలకరించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్, జహంగీర్, షకీల్, కుమార్, యూనస్ తదితరులు పాల్గొన్నారు



# విధి నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుడు గుండెపోటుతో మృతి

## యూనియన్ నేత చొరవతో అంత్యక్రియలకు రూ.20 వేల సాయం అందించిన అధికారులు

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 21 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ హుడా కాలనీలో విధి నిర్వహణలో ఉన్న ఓ పారిశుద్ధ్య కార్మికుడు గుండెపోటుతో మరణించారు. వాసవి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్ హెచ్ జి)లో పనిచేస్తున్న కె. యాదయ్య (45) శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. మృతుడు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కార్మికుడు మృతి చెందినప్పటికీ మున్సిపల్ అధికారులు ఎవరూ స్పందించకపోవడంపై తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎ ఐ టీ యూ సి) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అంత్యక్రియల ఖర్చులకు కూడా సాయం అందలేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన వెంటనే శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. యూనియన్ నేత విజ్ఞప్తిపై అడిషనల్ కమిషనర్ రవి కిరణ్ సానుకూలంగా స్పందించారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో మాట్లాడి, మరణించిన కార్మికుని కుటుంబానికి తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. దీంతో డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి, మృతుడి కుమారునికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 20,000 నగదును ఫోన్ పే ద్వారా అందజేశారు. సకాలంలో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన అధికారులకు జైపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. యాదయ్య మృతి పట్ల యూనియన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.

# చేనేత సమస్యల పై ఇందిరా పార్కు వద్ద జరిగే నిరాహారదీక్షలను జయపద్రం చెయ్యండి

**గట్టుప్పల.మార్చి.21.వార్త వేదిక సూర్య:**




ప్రభుత్వం చేనేత పరిశ్రమ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 23,24,25 తేదీలలో హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు శనివారం పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్రశేఖర్, సర్పంచ్ నామని జగన్నాథం , చేనేత కార్మిక మండల అధ్యక్షులు గంజి కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, కార్యదర్శి కర్నాటి వెంకటేశం , చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అందే రాము, వర్కల యాదగిరి, గడ్డం నర్సింహ, చేరుపల్లి కృష్ణయ్య, కుకూడాల స్వామి, ఏలే శివశంకర్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మైలర్దేవ్పల్లి ఓల్డ్ కర్నూల్ రోడ్డులో డ్రైనేజీ సమస్యకు తక్షణ స్పందన





## - వార్త వేదిక సూర్యకు కృతజ్ఞతలు


**మైలర్దేవ్పల్లి, మర్చి 21 ( వార్త వేదిక సూర్య ) :**


వార్త వేదిక సూర్య

మురుగు కూపంలో మైలర్దేవ్పల్లి.. నరకప్రాయంగా

ఓల్డ్ కర్నూల్ రోడ్డు

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలర్దేవ్పల్లి డివిజన్లో ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై గత కొంతకాలంగా తీవ్రమైన డ్రైనేజీ సమస్య నెలకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది. ముఖ్యంగా రాంచరణ్ ఆయిల్ మిల్, శివసాయి ధర్మకాంట పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై నిలిచి, ఎక్కడికక్కడ ఎరుల్లా పారుతూ దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలకు దారితీసింది. ఈ సమస్య కారణంగా స్థానికులు మాత్రమే కాకుండా ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని ప్రజా వేదికలైన "వార్త వేదిక సూర్య " పత్రిక వెలుగులోకి తీసుకురావడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించారు. జల మండలి మేనేజర్ ఖాదర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సూపర్వైజర్ వినయ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో కలిసి డ్రైనేజీ లైన్లను శుభ్రపరచడం, దెబ్బతిన్న భాగాలను మరమ్మత్తు చేయడం వంటి చర్యలు చేపట్టారు. దీంతో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చేసి, రోడ్డు మీద నిల్వ సమస్యకు తాత్కాలిక పరిష్కారం కల్పించారు. అయితే ఇలాంటి సమస్యలు తరచుగా తలెత్తకుండా ఉండాలంటే డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా పునర్నిర్మించి, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు



# మైలార్ దేవ్పల్లిలో డ్రైనేజీ పనుల పేరిట కాలయాపన..

## నాసిరకం పనులతో ప్రజల ప్రాణాలకు ముప్పు!

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 21 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్ దేవ్పల్లి డివిజన్ పరిధిలోని లాల్ బహదూర్ నగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న డ్రైనేజీ పైప్లైన్ పనులు వివాదాస్పదంగా మారాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ పనులు అత్యంత నాసిరకంగా సాగుతున్నాయని స్థానిక కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. గత కొద్ది రోజులుగా ఇక్కడ డ్రైనేజీ పైప్లైన్ పనులు జరుగుతున్నాయి. అయితే, పగటిపూట ప్రజల కళ్లకు కనబడకుండా, అర్ధరాత్రి 2 గంటల సమయంలో అత్యంత హడావుడిగా పనులు పూర్తి చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పైప్లైన్ వేసిన అనంతరం చేయాల్సిన ప్యాచ్వర్క్ పనులు కేవలం నామమాత్రంగానే సాగుతున్నాయని, దీనివల్ల రహదారి మొత్తం ఎత్తుపల్లాలుగా మారి వాహనదారులకు నరకం కనిపిస్తోందని మండిపడుతున్నారు. ప్యాచ్వర్క్ కోసం ఉపయోగిస్తున్న సిమెంట్, కంకర మిశ్రమం నాణ్యత చాలా తక్కువగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. "కనీసం ఒక ఇంచు మందం కూడా మెటీరియల్ సరిగా వేయడం లేదు. ఒకట్రెండు రోజుల్లోనే వేసిన సిమెంట్ ఊడిపోతోంది. ఇది ముమ్మాటికీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే" అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా వదిలేసిన గుంతల వల్ల ఇప్పటికే పలువురు బైక్ వాహనదారులు కిందపడి గాయపడినట్లు సమాచారం. భవిష్యత్తులో ఈ రహదారి మరింత కుంగిపోయి పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రాజేంద్రనగర్ జోన్ కార్యాలయంలో 'ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ మేళా'

## - అట్టహాసంగా ప్రారంభించిన అత్తాపూర్ సర్కిల్ డీసీ సమ్మయ్య

## - వ్యాపారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 21 ( వార్త వేదిక సూర్య ) :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి పాలన' కార్యక్రమంలో భాగంగా శనివారం రాజేంద్రనగర్ జోన్ కార్యాలయ ప్రాంగణంలో ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ మేళాను ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) సమ్మయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి మేళాను ప్రారం భించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని పలువురు ఆహార విక్రయదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని పలువురు ఆహార విక్రయదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను అందజేశారు.

ఈ సందర్భంగా డీసీ సమ్మయ్య మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార రంగాన్ని నియంత్రించడంలో ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి చిన్న మరియు మధ్యతరహా ఆహార వ్యాపారి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ఆయన సూచించారు.

వ్యాపారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, నేరుగా మేళా ప్రాంగణంలోనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, చిరుతిళ్ల బండ్లు నడిపేవారు పరిశుభ్రమైన వాతావ రణంలో ఆహారాన్ని తయారు చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ స్థాయి అధికారులు, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్లు,

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

## మైనారిటీ మోర్చాకు శుభాకాంక్షలు

**మైలర్ దేవ్పల్లి, ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలో మైనారిటీ మోర్చా డివిజన్ అధ్యక్షులు మదర్ బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై, డివిజన్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మైనారిటీ మోర్చా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యత, సౌహార్దతకు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా డివిజన్ అధ్యక్షులు మజర్ బాయ్, జబ్బార్ బాయ్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్, మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్, ప్రభుదాస్, మహమ్మద్ షౌల్, శ్రీకాంత్ రెడ్డి, అబూత్ జుబేర్ ఖాన్, ముస్తఫా, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల 'చలో ఇందిరా పార్క్'ను జయప్రదం చేయండి



## - ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు

## - 23న హైదరాబాద్లో మున్సిపల్ కార్మికుల మహాధర్నా



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 21 ( వార్త వేదిక సూర్య ) :**

తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ సోమవారం హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన 'మహాధర్నా'ను మున్సిపల్ కార్మికులందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ మరియు వివిధ ప్రాంతాలలో కార్మికులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు నెలకు రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలని కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి తమ గోడు వినాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరం మైలార్దేవ్పల్లిలో రాజేంద్రనగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు సాయిలు, టి. ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల సమావేశంలోనూ ఆయన పాల్గొని ప్రసంగించారు. హక్కుల సాధన కోసం కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏ. రాజు, శ్రీను, రాజు, సంతోష, లక్ష్మమ్మ, మంగమ్మ, శంకరమ్మ మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్, నారాయణపురం



## ముస్లిం సోదరులకు మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

నల్గొండ టౌన్ మార్చి 21 /వార్త వేదిక సూర్య/



నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా.. నగరంలోని పలు ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ సందర్భంగా వారు కంచర్లను సాదరపూర్వకంగా... ఆహ్వానించి అత్తరు సెంట్లు పూసి.. స్వీట్లు తినిపించారు.. రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు.. భువనగిరి దేవేందర్, మున్సిపల్ ఫ్లోర్ మాజీ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సయ్యద్ జాఫర్,కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరి దీపికా ప్రవీణ్ రెడ్డి,బాణావత్ దీప్లా,... నాయకులు, మహమ్మద్ సమీ, మహమ్మద్ అన్వర్, ఫసి, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్అశ్వాక్, పెరిక కరణ్ జయరాజ్, నజీర్,పెండెం ధనుంజయ కందుల లక్ష్మయ్యతదితరులు వెంట ఉన్నారు.

## గురు, సుక్ దేవ్‌ల 95 వ వర్ధంతి సభలు జరుపండి

### పిడిఎస్యు-పి వై ఎల్ సంఘాల పిలుపు

నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )




బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండా ఎత్తి విప్లవాగ్ని రగిలించిన యువ కిషోరాలు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా జరపాలని పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కామల్ల సంజయ్ లు పిలుపు నిచ్చారు. నల్లగొండ నగరంలో పి వైఎల్- పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీలు ప్రచురించిన భగత్ సింగ్ 95 వ వర్ధంతి వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత దేశంలో సామ్యవాదం, సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజాన్ని స్వప్నించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై నేటికీ 95 ఏండ్లు గడుస్తుందని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి యుక్త వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యోధులని అన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ పై పొగ బాంబులు విసిరి వెన్నులో వణుకు పుట్టించారని అన్నారు. భగత్ సింగ్ సాహసం, తెగువ, త్యాగనిరతి,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు. నాడు అనేకమంది యువకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేస్తే నేటి యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రావ్యాల మత్తులో మునుగుతూ ప్రశ్నించడం మరిచి పోయారని అన్నారు. పాలకుల పాదాసేవలో పడి కులం, మతం అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే వారివెంటే ఉంటున్నారని అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక యువత ఉద్యోగాలు లేవని, రైతు, కార్మిక చట్టాలు కార్పొరేట్ కు అనుకూలంగా మలచబడ్డాయాని అన్నారు. మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయేల్ సంయుక్త దాడిని ఇరాన్ పై కొనసాగిస్తుంటే కనీసం నివారించే వైపుగా కేంద్రం లేదని అన్నారు. ఫలితంగా గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద దాడులు, దేశంలో మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ నాయకులు ప్రభు, కే. నరేష్, ఆర్. వెంకన్న, రాజ్ కుమార్, డి. స్వామి, మణికంఠ, బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లాలి







### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ఐవిఎఫ్ మహిళా దినోత్సవం ప్రజా ప్రతినిధులకు సన్మానం

నల్గొండ టౌన్ మార్చి 21, /వార్త వేదిక సూర్య/

మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లాలని పురుషులతో సమానంగా ఎదగాలని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన ఐవీఎఫ్ మహిళా దినోత్సవం ప్రజాప్రతినిధులకు సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వ్యాపార పరంగా ఎదగాలన్నారు. మహిళలకు ఓర్పు సహనం ఎక్కువ అని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తుందన్నారు. మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని మహిళలను గౌరవించడం వారిని సన్మానించడం మంచి సంప్రదాయమన్నారు. మహిళలు లేని సమాజం లేదని మహిళలు గౌరవించినచోట శు భాలు కలుగుతాయి అన్నారు. ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీను మాట్లాడుతూ ఐవీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఎంబిబిఎస్ ఐఏఎస్ ఐపీఎస్ చదువుకునే ఆర్యవైశ్య పేద విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున సాయం అందించామని చెప్పారు. ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను నూతన ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను సన్మానించి వారిని గౌరవించడం ఐ వి ఎఫ్ సంప్రదాయమన్నారు. సభ్యత్వ సేకరణ ముమ్మరంగా సాగుతుందని ఐ వి ఎఫ్ బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు దేశవ్యాప్తంగా 16 కోట్ల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని అందులో నాలుగు కోట్ల మందికి ఐవీఎఫ్ సభ్యత్వం ఇవ్వనున్నామన్నారు ఆర్యవైశ్య పేద ప్రజల కోసం పనిచేస్తున్నామన్నారు. ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాల భద్రాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ కోటగిరి దైవాధ్యానం నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమిరిశెట్టి రమ చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, నల్లగొండ 48 వ వార్డు డివిజన్ కార్పొరేటర్ రామ కవిత దయాకర్ ఐ వి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాసు, సౌత్ సెంట్రల్ ఇన్చార్జి ఉప్పల స్వప్న చందా భాగ్య లక్ష్మి ఐవీఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ లెంకలపల్లి మంజుల కోశాధికారి నలిని ఐ వి ఎఫ్ నాయకులు తాళ్లపల్లి రాము, పారేపల్లి శ్రీనివాస్, నాల వెంకటేశ్వర్లు బుక్కా వెంకయ్య, మేడం విశ్వప్రసాద్ వందనపు జ్యోతి, వీరెల్లి సతీష్ కోటగిరి రామకృష్ణ కర్నాటి నగేష్ డాక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ప్రజానాట్య మండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య భవనంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర నాయకులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. ప్రజా కళల పరిరక్షణ కోసం ఉద్యమించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కళాకారులకి జిల్లా కేంద్రాల్లో కళా ఆడిటోరియాలు నిర్మించాలని, ప్రభుత్వాల ప్రయోజనాల కోసం పథకాల ప్రచారంలో ఎన్నికల ప్రచారంలో ఇతర ప్రచారాల్లో కళాకారులని పని చేయించుకుని నేడు ఆ కళాకారులని విస్తరిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో సరిపడా నిధులు కళా రంగానికి కేటాయించకుండా అన్యాయం చేశాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి కళాకారులు కలలే ఆధారంగా చేసుకుని నేటికీ దుర్భర జీవితాలు గడుపుతున్నారు అని వాళ్లకు కనీసం వృద్ధాప్య పెన్షన్ లేక ఇండ్లు, ఇండ్ల స్థలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉన్నా, ప్రభుత్వాలు మారిన కళాకారుల జీవితాలు మాత్రం మారట్లేదని ఆయన మండిపడ్డారు. ప్రతి కళాకారుడికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, వృద్ధాప్య పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కళకారుల సమస్యలు పరిష్కరించాకపోతే పోరాటానికి సిద్ధం కావాలని కళాకారులకు పిలుపునిచ్చారు.

తదనంతరం ప్రజానాట్యమండలి నూతన డైరీ ఆవిష్కరణ చేశారు. ఏప్రిల్ 6, 7 తేదీలలో నల్లగొండ పట్టణంలో యుటిఎఫ్ ఆఫీసులో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కార్యవర్గ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, మాద సైదులు,పల్ల ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు దండు శంకర్, మేడి అంజమ్మ, జిట్టా స్వామి, చిలుకూరు బిక్షం, ఇటికల లక్ష్మణ్ పగిల్ల యాదయ్య, రేణుక, అరుణ జోతి, దండు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను నిండా ముంచిన బడ్జెట్, ప్రజా వ్యతిరేక బడ్జెట్

### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయలేదు

### లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ సక్రు నాయక్



నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )

గిరిజనులకు ఈ బడ్జెట్లో తీరని అన్యాయం చేసిందని, లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ సక్రు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో కేటాయించిన బడ్జెట్ 40 శాతం కూడా ఖర్చు చేయని రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో 7937 కోట్లు కేటాయించిందని, గతంలో కేటాయించిన బడ్జెట్ కు 2000 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. మళ్లీ బడ్జెట్లో పెట్టి గిరిజనులను మోసే చేసే విధంగా ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి భావిస్తూ ఉన్నదని ఆయన పేర్కొన్నారు. గిరిజనులను నయవంచన చేసి కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో గిరిజనులను మోసం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని, ఇది మూడో బడ్జెట్ మూడో బడ్జెట్లో కూడా గిరిజనులకు తీరని అన్యాయం చేసింది. కేటాయించిన బడ్జెట్ను 40% కూడా ఖర్చు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లంబాడి హక్కుల పోరాట సమితి భావిస్తున్నది. ఇలాంటి మోసకారి బడ్జెట్ ను లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉన్నదని. 6 గ్యారంటీల పేరు చెబుతూ ప్రజలను మోసం చేస్తుందని. ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలు గాలికి వదిలేసిందని. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్, ఇది గిరిజన ప్రజలను మోసం చేసిన బడ్జెట్గా భావిస్తూ ఉన్నాం అని ఆయన అన్నారు.



## ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ క్యాంప్

నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )



నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ఆర్కే ఎస్ ఫౌండేషన్ యాజ మాన్యం బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, 10 వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణమరాజు,పిల్లి శివకృష్ణ రాజ్ అన్నారు. యశోద హాస్పిటల్ మలక్ పేట,హైదరాబాద్ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలోని ప్రేరణ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ప్రేరణ స్కూల్లో నిర్వహించిన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానికంగా 10 వ డివిజన్ కార్పొరేటర్ కావడంతో వివిధ డివిజన్లో నుంచి తరలివచ్చిన ప్రజలు ఈ శిబిరంలో సేవలు పొందారు. ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వీర రెడ్డి, (కార్డియాలజిస్ట్), డాక్టర్ షైనీ (గైనకాలజిస్ట్),డాక్టర్ గోపినాథ్ (జనరల్ మెడిసిన్) రోగులను పరీక్షించి సేవలందించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోగుల తాకిడి నెలకొంది. దాదాపు 600 మందికి సేవ లందించిన వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రధానంగా టుడీకో, కళ్ళ పరీక్షలు, స్త్రీలకు వైద్యం,మధుమేహం, హెచ్బీ, ఈసీజీ,బీపీ, షుగర్,పరీక్షలతో పాటు రక్త పరిమాణ శాతం తెలిపే పరీక్షల ను చేశారు. ప్రేరణ స్కూల్లో నిర్వహిస్తున్న యశోద హాస్పిటల్ మలకపేట,హైదరాబాద్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం పేదలకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ శిబిరం లో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి ,సురేందర్ రెడ్డి ,బానోత్ రవి నాయక్, గంగరబోయిన వెంకన్న ,ఐతరాజు జానయ్య ,పుల్లెంల మహేష్,జ్యోతి ,కృష్ణ,అశోక్ రెడ్డి, నామ ప్రకాష్ ,వెంకటాచారి, బిజెపి ఇన్చార్జి కందుల శ్రీను, ఉమాదేవి టెక్నీషియన్, అశోక్ రెడ్డి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పి ఆర్ ఓ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సరస్వతి శిశు మందిర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

గట్టుప్పల.మార్చి 21.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లో సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాటశాల అధ్యక్షుడు ఇడం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి మంచి విద్యను అందించడమే తమ లక్ష్యమని విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకునేలా మంచి విద్యను సరస్వతి శిశు మందిర్ పాఠశాల అందిస్తుందని అన్నారు.పాఠశాల అభివృద్ధి కి తెరటపల్లి మాజీ సర్పంచ్ విరమల్ల శ్రీషేలం ఐదు లక్షల రూపాయల ను అందజేశారు.చిన్నారులు ఆట పాటల నృత్యాలతో అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అధికారులు ఇడం శ్రీనివాస్ విష్వేశ్వరావు చిప్ప ప్రభాకర్, గోలి గురునాథం,సర్పంచ్ నామని జగన్నాథం, మాజీ సర్పంచ్ విరమల్ల శ్రీషేలం,బొడిగె వెంకటేశం, భవాండ్ల వినయ్, గాజుల అనిల్ ,భవాండ్ల శ్రీనివాస్,దోర్నాల ఆంజయ్య, పున్న కిషోర్,గంజి రాములు శంకర్, దోర్నాల భరద్వాజ్, వార్డు సభ్యులు,పూర్వ విద్యార్థులు. పాటశాల విద్య మాతలు.విద్యార్థులు పాల్గొన్నారు

# నాంపల్లిలో పునఃప్రారంభమైన భాగ్యనగర్ ఖాదీ సమితి భవనం: పద్మశాలి సంఘం ముందడుగు

నాంపల్లి మార్చి 21 (వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న భాగ్యనగర్ ఖాదీ సమితి భవనానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. 1996లో అప్పటి సర్పంచ్ శ్రీ కోట నర్సింహ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఈ సమితి, ఒకప్పుడు పత్తి పనులతో కళకళలాడేది. అయితే, కాలక్రమేణా ఆదరణ కరువై భవనం శిథిలావస్థకు చేరుకుంది.

**మరమ్మతులతో కొత్త వెలుగు**

మళ్ళీ తమ వృత్తిని బలోపేతం చేయాలనే సంకల్పంతో స్థానిక పద్మశాలి కులస్తులు, జియో ట్యాగ్ కలిగిన మగ్గాల యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తమ సొంత ఖర్చులతో భవనానికి మరమ్మతులు నిర్వహించి, ఈ రోజు దానిని ఘనంగా పునఃప్రారంభించారు. ఈ భవనం అందుబాటులోకి రావడం వల్ల స్థానిక నేత కార్మికులకు తమ వృత్తిని కొనసాగించడానికి గొప్ప అవకాశం లభించింది.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ పునఃప్రారంభ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రముఖులు మరియు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు, గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్. జిల్లా కార్యదర్శి గుర్రం శ్రీరాములు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట రఘునందన్. ముఖ్య సభ్యులు: పిల్లలమర్రి రంగయ్య, గుర్రం భరతయ్య, వెంకటేశ్వర్లు, గణేష్, సంగెం గణేష్, లక్ష్మణ్, రుద్ర వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కులవృత్తిని నమ్ముకున్న వారికి ఈ భవనం ఒక వేదికగా మారుతుందని, పద్మశాలిల అభివృద్ధికి ఇలాంటి ఐక్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# ఎస్సీ ల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా

**మార్చి 30 న నిరాహార దీక్ష**

**ఎమ్మార్పీఎస్ టీజీ జిల్లా అధ్యక్షులు రామాంజ సైదులు**

దేవరకొండ మార్చి 21 (వార్తా వేదిక సూర్య ):-



ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వేలాది మంది త్యాగాలు, అలుపెరగని ఆశయాల ఫలితంగా 'ఏబీసీడీ' వర్గీకరణ నావ తీరం చేరుకున్నది ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉ ందని టీజీ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజ సైదులు అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ ఫలాలను, జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటాను సాధించుకునేందుకు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మరో చారిత్రాత్మక పోరాటానికి సమయం ఆసన్నమైంది! ప్రభుత్వాలు మారాయి కానీ మాదిగల తలరాతలు మాత్రం మారలేదు. ఆయన ధ్వజమెత్తారు గత ప్రభుత్వాల మోసాలను తిప్పికొట్టి, మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నేడు నిరాశే ఎదురవుతోంది. చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి ఆయన విమర్శించారు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అభయ హస్తం ఎక్కడ? □12 లక్షల ఆర్థిక సాయం హామీ ఏమైంది? నిధులు లేని ఎస్సీ కార్పొరేషన్కు చైర్మన్ ను నియమించారు కానీ, నిధుల ఊసే లేదు. భూముల దోపిడీ లీడ్ క్యాప్ భూములు, దళితుల అసైన్డ్ భూములు నేడు అన్యాక్రాంతం అవుతున్నాయి. నిరుద్యోగ మోసం రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకుని, నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది మిత్రులారా! మన వాటా మనం అడిగితేనే వస్తుంది పోరాడితేనే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నట్లుగా ఉన్నది ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో కేజీ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు జిల్లా నాయకులు కొండేటి మధు దేవరకొండ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి అందుకుల సీతయ్య మండల నాయకులు ఏ చెన్నకేశవులు ఏ అనిల్ ఏ. గుణశేఖర్ శ్రీను లక్ష్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# టి జి సెట్ ఎకనామిక్స్ ఫలితాల్లో ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం విద్యార్థుల అద్భుత ప్రదర్శన







నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )

డిసెంబర్ 24, 2025 న నిర్వహించిన టి జి సెట్ పరీక్షల ఫలితాల ను శుక్రవారం ప్రకటించగా, ఎం . వి.ఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న నల్గొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థులు 16 మంది ఎకనామిక్స్‌లో సెట్ అర్హత సాధించినట్లు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ మరియు నల్గొండ ఎకనామిక్స్ ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కెనపల్లి మీనయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే సందర్భంలో, ఫిబ్రవరి నెలలో ప్రకటించిన నెట్ ఎకనామిక్స్ ఫలితాల్లో 5 మంది విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత, 10 మంది పీహెచ్‌డీ అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.

ఈ విధంగా మొత్తం 31 మంది విద్యార్థులు నెట్, సెట్ అర్హతలు సాధించడం ఫోరమ్ నిరంతర కృషికి నిదర్శనమని తెలిపారు. కె. సాయిచంద్ర, నిమ్మల ఎల్లయ్య, జి. కృష్ణ, జి. ప్రభాకర్ రెడ్డి, బి. శారద, కొండపాక అనూహ్య, హేమలత, బి. శివరాజులు, జి. ఇందు, శివశంకర్, నాసర్ పాషా, వి. కౌసల్య, ఎన్. లావణ్య, ఎ. శిరీష, గుగులోత్ విజయ, తలసాని నవనీత. నాలుగు నెలలపాటు ఆన్‌లైన్‌లో జూమ్ ద్వారా తరగతులు నిర్వహించడం, అలాగే వెబ్‌సైట్ ద్వారా సి బి టి పరీక్షలు నిర్వహించడం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. ఫలితాలపై ఫోరమ్ అసోసియేట్ అధ్యక్షులు త్రిపురం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దుబ్బ రంజిత్, కార్యదర్శి షేక్ సుల్తానా, ఉప కార్యదర్శి డా. అక్కెనపల్లి దీపిక, కోశాధికారి కె. గోపి, కార్యవర్గ సభ్యులు టి. సుధారాణి, వి. ఇందిర, బుగ్గ నరేందర్, డా. డి. ప్రవళిక హర్షం వ్యక్తం చేశారు.

# చేవెళ్ల ఎస్ సి డిక్లరేషన్ మాటేమిటి ?

**బడ్జెట్‌లో దళిత సంక్షేమానికి భారీ కోతలు**

**రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం**

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున**



నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )

దళితుల సంక్షేమానికి చేవెళ్ల ఎస్ సి డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి పథం చూపిస్తామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరించి దళితులను మోసం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తీవ్రంగా విమర్శించారు. శనివారం నల్గొండలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచిందని తెలిపారు.

దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'దళిత బంధు' పేరుతో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు.దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ, మండల కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంపాటి శంకర్, ఎంబిఎన్ ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**వికలాంగుల సంక్షేమానికి కేటాయించన బిడ్జెట్ ను సవరించాలని...**

# వికలాంగుల వినూత్న నిరసన



నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క శుక్రవారం ప్రవేశపెట్టిన 2026- 27 బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించని తీరును నిరసిస్తూ, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నేతృత్వంలో సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం లో వికలాంగులు బట్టలు చింపుకొని, బలుసు ఆకులు తింటూ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'అభయహస్తం' మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తోందని. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే వికలాంగులకు రూ. 6,000 పెన్షన్ ఇస్తామని ఆర్టీసీ బస్సుల్లో 100% రాయితీతో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని. రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ చేస్తామని. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ ను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని.అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల అమలకై బడ్జెట్ లో పైసా కూడా కేటాయించకుండా వికలాంగుల సమాజాన్ని మోసం చేసిన తీరు బాధాకరమని అన్నారు.

ముఖ్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తను ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వెంటనే సవరించి 3000 కోట్లతో వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని గత రెండేళ్లుగా కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల హామీల అమలు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వికలాంగుల ఆశలపై బట్టి బడ్జెట్ నీళ్లు చల్లిందని, వెంటనే బడ్జెట్ మంత్రి బట్టి తను ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా వికలాంగుల సంక్షేమానికి పాటుపడేలా 3,000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సుధాకర్, సంఘం మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి, మదన్మోహన్ రెడ్డి, వెగ్గలం సత్యం, కీసర సక్కుబాయి, ఉరుముల ఆదయ్య, నరసమ్మ, ఊటుకూరి పద్మ, ముత్తమ్మ, కొల్లూరి నాగరాజు, పబ్బు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# 24 మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్


**హాజరు పాయింట్ల వద్ద విస్తృత ప్రచారం**

నల్లగొండ బ్యూరో, మార్చి 21 (వార్తా వేదిక సూర్య )

మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని. ఆలోపు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ, మార్చి 24 న జరుగు చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ పట్టణం నగర కార్పొరేషన్ కార్మికుల ప్రకాశం బజార్ ఎగ్బాల్ మినార్ పాతబస్తీ చౌరస్తా హాజరు పాయింట్ల వద్ద కార్మికులను కలిసి చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ పట్టణాలు నగరాలు పరిశుభ్రంగా ఉంచుతూ అవార్డులు అందుకోవడానికి కారణం అవుతున్న పారిశుద్ధ్య కార్మికుల జీవితాలు దుర్భరం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల కనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రతి నెల 5 వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, యూనిఫామ్ బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనెలు సకాలంలో అందించాలని వారు డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పట్టణ పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు కోసం నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 24 న జరుగుతున్న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాకు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, నాయకులు నక్క సత్తయ్య ,పాలడుగు వెంకటేశం, దర్శనం ఎల్లమ్మ, సంద బాగ్య, సుగుణమ్మ ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు

దేవరకొండ మార్చి 21 (వార్త వేదిక సూర్య):-



దేవరకొండ టౌన్ లో రంజాన్ పండుగ సందర్భంగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ ముస్లిం మైనార్టీ సొదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఆ హాళ్ళ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, గాజుల ఆంజనేయులు, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కౌన్సిలర్స్ విరమోని అంజి గౌడ్,పొట్ట మురళి,పొట్ట మదు,కేతావత్ రూప్ల నాయక్,పులిజార్ల భవాని జాని, ముత్యాల రవి యాదవ్, నీల రవి కుమార్,గోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్,ఖురాన్,వాజిద్ పాషా, షెక్ ఇస్మాయిల్, జాని బాబ,అలీమ్ బాహి,హరి నాయక్, హరిదాసు, వేముల రాజు,మోతిరాం నాయక్,బొడ్డు పల్లి క్రిష్ణ, జైపాల్ నాయక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**- జిల్లా శుభాకాంక్షలు తెలిపిన టీ జె ఏ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా**



**మోటకొండూర్ టౌన్ మార్చి 21/వార్త వేధిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొం దూరు మండల కేంద్రంలో శనివారం రోజున స్థానిక ఈద్గాలో ( ఈద్-ఉల్-ఫితర్ )రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుక ల్లో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ బురాన్, అఫ్జల్, జహంగీర్,ఘౌస్,ఖలీల్,అన్వర్, సుభాని,సలీం, మునీర్, కాజా,గాలిబ్ సద్దాం, యాకుబ్ పాషా, జహంగీర్, అజీమ్, జుబెర్,మొయిన్, ఖాజా, చాన్,తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం శ్రీ మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటి ఏర్పాటు




**యాదాద్రి భువనగిరి/మార్చి 21,వార్త వేధిక సూర్య :**రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పద్మశాలి సంఘం ఆవరణంలో మార్కండేయ స్వామి ఆలయ కమిటీ పద్మశాలి కుల బంధువుల సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కటకం నారాయణ,రాచకొండ స్వామి,బోగ లక్ష్మీనారాయణ,గాడిపెల్లి శ్రవణ్ కుమార్,గుర్రం సిద్దిరాములు,బొద్దుల వెంకటేశం,బోగ వెంకటయ్య,బింగి అశోక్,గౌరవ అధ్యక్షులు బింగి బాలరాజు ,మార్కండేయ స్వామి కమిటీ అధ్యక్షులు కటకం వెంకటేశం ,ఉపాధ్యక్షులు నల్ల అశోక్ ,ఉపాధ్యక్షులు బల్ల నరహరి,ప్రధాన కార్యదర్శి:బల్ల యాదేష్, కోశాధికారి:బింగి రమేష్ కార్యదర్శి వల్లకాటి బాబురావు,కార్యవర్గ సభ్యులు సీత రామ కృష్ణ,బల్ల హరీష్,పొట్టబత్తిని మల్లికార్జున్,రేగొండ వెంకటేశం,ఆడెపు భాస్కర్,గుజ్జ రామచంద్రం,బల్ల మురళి,గంజి పాండు,యెంగల్దదాస్ వెంకటేశం,భోగ రాజు,కటకం గణేష్. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దివిస్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం



**చౌటుప్పల, మార్చి 21,వార్త వేధిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మండల పరిధిలోని దివిస్ లాబోరేటరీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ కు శనివారం పరిశ్రమలో యజ్ఞ ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు , అంకిరెడ్డిగూడెం గ్రామ మరియు స్థానిక గ్రామాలలోని మహిళలకు , యువతకు స్వయం ఉపాధి కల్పన మరియు స్వయం ఉపాధి శిక్షణకై కేంద్రాలు ఏర్పాటుకై ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఆయన ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని పౌండేషన్ సభ్యులు తెలిపారు . గత 6 సంలుగా చేస్తున్న కార్యక్రమాలు ఆయనకు వివరించారు. అనంతరం వారికి సంస్థ తరపున "స్వామి వివేకానంద జీవిత చరిత్ర " అందజేయడం జరిగింది . అనంతరం సుధాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్, సభ్యులు యాట మహేందర్ ,నల్ల ఉదయ్ కిరణ్ ,బడుగు హరినాథ్ , భూమిక మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట,మార్చి 21 ( వార్త వేదిక సూర్య ) :** రామన్నపేట మండల కేంద్రంలోని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే చాందు గారి నివాసం వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరికీ ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య బండ శ్రీనివాస్ రెడ్డి చొప్పరి నర సింహ బాలగోని నరసింహ ఆవుల నరేందర్ ఎండి అజాజ్ ఖాన్ మంటి లింగస్వామి ఆవుల శ్రీధర్ రాస వెంకటేశ్వర్లు బొలుగుల కృష్ణ జాల అమరేందర్ రెడ్డి నల్ల సైదులు ఎండి మోసబ్ బాసాని రాజు ఎండి ఆరిఫ్ లింగస్వామి పావిరాల నరసింహ రైమహన్ భరత్ యాదగిరి పాల్గొనడం జరిగింది.

# బాలల హక్కులకు భంగం కలిగించే మీ ప్రవచనాలు మానుకోవాలి

**- రాజ్యాంగం ప్రకారం లభించిన హక్కులను విమర్శిస్తే దేశ ద్రోహమే**
**- బాలల హక్కుల సంఘం కొడారి వెంకటేష్**



**యాదాద్రి భువనగిరి/మార్చి 21వార్త వేధిక సూర్య :**"అన్నంలో గుడ్డు పెట్టడం ఏంటండీ! చదువుతే చదవమనండి, లేకపోతే వెళ్ళి పొమ్మని చెప్పండి!" అని ప్రవచనాలు పలికిన గరికపాటి నరసింహారావు, తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంరించుకోవాలని బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు ఆదేశానుసారం దేశంలోని బాలబాలికలు అందించే పౌష్టికాహారం, ఏకరూప దుస్తులు, ఉచిత పుస్తకాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21(రైట్ టు లైఫ్ ) ప్రకారం మనదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చెప్పిన ప్రకారం జీవించడం అంటే కేవలం బతకడం కాదు. గౌరవంగా బతకడం, ఆరోగ్యం, పోషకాహారం, కనీస జీవన ప్రమాణాలు అందులో ఇమిడి ఉన్నాయని గ్రహించాలని ఆయన అన్నారు. అంటే ప్రభుత్వం జనాలకు రేషన్ ఇవ్వడం, పిల్లలకు పౌష్టికాహారం అందించడం దానమో, దయో కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆరోగ్యంగా జీవించడానికి అనువైన హక్కు. 2001 లో సుప్రీంకోర్టు ఒక కీలకమైన ఆదేశం ఇచ్చింది. పిల్లలకు డ్రై రేషన్ కాదు వారికి వండిన భోజనం ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. దీంతోనే "మధ్యాహ్న భోజనం పథకం"( మిడ్ డే మీల్స్) అమల్లోకి వచ్చిందని ఆయన అన్నారు. పిల్లలందరికీ పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వాలను ఆదేశించింది. దేశంలోని 146 కోట్ల జనాభాలో 12 శాతం జనాభా పోషకాహారం లోపంతో బాధపడుతున్నారని లెక్కలు చెబుతున్నాయి. దేశంలోని సుమారు యాభై కోట్ల మంది పిల్లల్లో 32.9 శాతం మంది పిల్లలు వయసుకు తగిన ఎత్తు ఎదగక పోవడానికి, 18.7 శాతం మంది పిల్లలు వయసుకు తగిన బరువు లేకపోవడానికి ప్రధాన కారణం పోషకాహారం తీసుకోకపోవడమే అని నిపుణులు సూచిస్తున్నారని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం ఆకలి వల్ల ఎవ్వరూ కూడా చనిపోవడం లేదని చెబుతున్నారు. ఆకలి వల్ల ఎవ్వరూ చనిపోవడం లేదు.



వాస్తవమే కానీ చనిపోయే వారంతా ఆకలి వల్ల వచ్చిన జబ్బుల వల్ల అని (గుర్తించడం) తెలుసుకోవడం మన విజ్ఞత కు నిదర్శనమని ఆయన అన్నారు. గరికపాటి వారు పిల్లల హక్కులపై మాట్లాడే ముందు పిల్లల హక్కులకు భంగం కలిగించే వారి గురించి మాట్లాడితే బాగుండేది. పిల్లల పౌష్టికాహార విషయంలో చేసే స్కాముల గురించి, పిల్లల నోటి కాడి ముద్దను మిగుల్చుకునే కమీషన్ దారుల గురించి మాట్లాడితే బాగుండేదని ఆయన అన్నారు. తమరు ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదని, ప్రభుత్వ ఏజెంటుగా చెబుతున్నారు సంతోషం. కానీ వందల, వేల కోట్ల రూపాయలు పొలిటీషియన్ ల ఆస్తులుగా ఎలా మారుతుందో మీరు సమాధానం చెబుతారా? అని గరికపాటిని ఆయన ప్రశ్నించారు. మనిషిగా బతుకుతున్నందుకైనా కనీసం పిల్లల మీదైనా కాస్తా బాధ్యతతో మాట్లాడాలని ఆయన హితవు పలికారు. నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలే మన జాతి సంపద అని గుర్తించాలని ఆయన అన్నారు.

# పేదల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

**- యానాల దామోదర్ రెడ్డి**



**వలిగొండ:మార్చి 21(వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ -సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం వేముల కొండ మత్స్యాద్రి ఫంక్షన్ హాల్ లో నరిగె యాదయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యనాల దామోదర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 22 ఎ జాబితాలో చేర్చిన పేదల ఇళ్ల స్థలాలను ఆ జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 17 మండలాలలో, ఆరు మున్సిపాలిటీ లలో అదేవిధంగా 422 గ్రామ పంచాయతీలలో నిషేధిత జాబితాను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో మొత్తం వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చట్టం 1908 ప్రకారం లోని సెక్షన్ 22 ఏ పిఓటి చట్టంలో చేర్చారు. అట్టి నెంబర్లను భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు ఇట్టి ఇంటి స్థలాల భూములు నిషేధిత జాబితాలో చేర్చడాన్ని రద్దు చేయాలని అన్నారు ప్రధానంగా వెనకబడిన వర్గాలకు చెందిన వారు ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారని ఇంటి పన్ను, విద్యుత్తు, తాగు నీటి కనెక్షన్లు ఉన్నాయని బిల్లులు క్రమంగా చెల్లిస్తున్న అట్టివారిని క్రయ విక్రయాలు జరగకుండా ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల వెనకబడిన వర్గాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ భూములలో గుడిసెలు నిర్మించుకున్న వారికి తక్షణమే వారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, ఎల్లంకి మహేష్, బొడిగ సుదర్శన్, యాస జనార్దన్ రెడ్డి, కట్ల యాదగిరి, బత్తుల బిక్షపతి, మారోజు నరసింహ చారి, సలిగంజి కృష్ణ కుమార్, పోషనబోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో బీసీలకు చోటు కల్పించడం పట్ల హర్షం



**మోత్కూరు, మార్చి 21 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో బీసీలకు సముచిత స్థానం కల్పించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగసోము యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మోత్కూరులో పార్టీని నమ్ముకొని శ్రమిస్తున్న సీనియర్ నాయకులైన వంగాల సత్యనారాయణ ఆవిశెట్టి అవిలిమల్లు లకు సముచిత స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు.

# ఆరుగాలం శ్రమ.. రైతు కన్నీరు



**మోత్కూరు, మార్చి 21 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో సాగు నీరు లేక వరి పొలాలు ఎండిపోతున్నాయి. రోజురోజుకు ఎండలు పెరిగిపోతుండటంతో, భూగర్భ జలాలు ఎండిపోయి బోర్లలో నీటిమట్టం తగ్గడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు బుంగ బిక్షం, బుంగ ముత్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో బిక్కేరు వాగులో ఇసుక తరలింపు వల్ల భూగర్భ జలాలు తగ్గి నీటి ఊటలు క్షీణించాయని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు ఉన్నా ఒక్కొక్క ఎకరంలో యాసంగి పంటలు రెండు ఎకరాలలో పంటను వేసినట్లు తెలిపారు. ఈ ఎండిన వరి పొలాలను శనివారం ఆయా రైతులు విలేకరులకు చూపించారు..ఆరుగాలం శ్రమించి సుమారు లక్షా రూపాయలు వరి పంటలకు పెట్టుబడి పెడితే చివరికి పశువుల మేతకే పరిమితమైందని కన్నీటి పర్యంతమైయ్యారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు వరి పంటలు ఎండిపోకుండా సాగు, త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం**



**రామన్నపేట,మార్చి 21 (వార్త వేదిక సూర్య) :** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం కోరారు. శనివారం స్థానిక రహదారి బంగ్లాలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న బోనగిరి కేంద్రంలో ఏర్పాటు చేయనున్న క్రీడలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ క్రీడలలో మండలం నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు కే లక్ష్మణ్, గాయకుడు రాహుల్ సిప్లిగంజి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షులు బంద మధుకర్ రెడ్డి, నాయకులు పల్లపు దుర్గయ్య, అక్కనపల్లి సైదులు, జంగిలి సత్యనారాయణ, బట్టి రమేష్, చానకొండ మల్లికార్జున్, బాత్క నరేష్, ఏనూతుల సురేష్, దావునూరి అజయ్, బాసకర్ల నరేందర్ రెడ్డి, సుర్వి హరిబాబు, ముగ్గు నరసింహ, లింగస్వామి తదితరులున్నారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా విజేతలకు నేడు ధ్రువ పత్రాల పంపిణీ

**- ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లాజీ**
**- కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ**

**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 21 వార్తా వేదిక సూర్య :** రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు స్థాయిలో ఇటీవల జరిగిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా పోటీల విజేతలకు, పాల్గొన్న ప్రతి కిడాకారునికి నేడు జూనియర్ కళాశాల పాలనలో జరిగే కార్యక్రమంలో బహుమతులు ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని క్రీడా మహోత్సవాల జాయింట్ కన్వీనర్ పడమటి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాజి, కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడాకారులు యువకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జగన్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు ఎక్కడ?

- చేయూత పెన్షన్స్ పెంపుకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం
- వినాయక చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాల దగ్ధం



**(యాదాద్రి భువనగిరి బ్యూరో ), మార్చి 21 వార్తా వేదిక సూర్య :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు వినాయక చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో నిర్లక్ష్యంపై రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురూపంగా ప్రకాష్ వనం ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాలి. కానీ బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగుల సంక్షేమ శాఖను పూర్తిగా విస్మరించారు. 2025-26 బడ్జెట్లో 77 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ఎలాంటి పురోగతి లేదు. మహిళా,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు 3143 కోట్లు కేటాయించిందని, ఇందులో వికలాంగుల సంక్షేమనికి ఎంత కేటాయించారో ప్రకటించాలని డిమాండ్ చేశారు

అసెంబ్లీ ఎన్నికల్లో చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 2025-26 బడ్జెట్లో 14,628.91 కోట్లు కేటాయిస్తే 2026-27 బడ్జెట్లో 14,861 కోట్లు కేటాయించారు. 2023 డిసెంబర్లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన లో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూలు చేసుకుంటే బడ్జెట్లో 232.09 కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుంది. పుట్టిన బిడ్డ నుండి 5 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలో పుట్టుకతో వచ్చే వైకల్యాలను గుర్తించి, శాశ్వత అంగవైకల్యంగా మారకుండా నివరించడానికి ప్రకటించిన బాలభరోసా పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా పథకాన్ని ఏవిదంగా అమలు చేస్తారు. వికలాంగులకు సహాయ పరికరాల కొనుగోలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ప్రభుత్వ కార్యాలయలను వికలాంగులు వినియోగించుకునెందుకు అనుకూలంగా లేని 95 శాతం ప్రభుత్వం కార్యాలయాలను వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చడానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. బడ్జెట్లో స్పెషల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది. ఇంటర్మీడియట్ చదువుతున్న వికలాంగులకు రేట్రోఫిట్టెడ్ మోటారైజ్డ్ వాహనాలను అందించాలని బడ్జెట్లో ప్రస్థావించిన ప్రభుత్వం, నిధులు మాత్రం కేటాయించలేదు. వికలాంగుల మధ్య జరిగే వివాహలను ప్రోత్సహిస్తూ 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని ప్రకటించిన ప్రభుత్వం నిధులు మాత్రం కేటాయించలేదు వికలాంగులలో ఆర్థిక అభివృద్ధి కోసం వికలాంగులతో 18,000 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. వైద్య, ఆరోగ్య శాఖకు 13,629 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, రాష్ట్రంలో పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్య కోసం నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేసింది. రాష్ట్ర బడ్జెట్లో కాంట్రాక్టులు , కమిషన్స్ కోసమే నిధులు కేటాయించారు తప్ప ప్రజల అభివృద్ధి, సంక్షేమనికి నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. మార్చి 21 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత, బోనగిరి మండల నాయకులు పాండాల శ్రీహరి ఎండి సలాం, గోపి, దండ బోయిన గణేష్ రాసాల నవీన్ కృష్ణయ్య గుద్దమర్రి ఉద్దామర్రి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి సంపుటి : 1 సంచిక : 295
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి ఆదివారం, మార్చి 22, 2026

## తెలంగాణ ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వినతి పత్రం అందజేశారు



**గుండాల, మార్చి 21 ,వార్తవేదిక సూర్య :** గుండాల బండకొత్తపల్లి నుంచి దేవర్పుల వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ మరియు పాలకవర్గ సభ్యులు గోపాల్ దాస్ రాములు,రాస్తాపురం చంద్రు,చీకటి ఉషా-ఉపేందర్ ,బాధే యాకమ్మ-సుధాకర్ ,బూర్గుల నర్సయ్య, బాదే శాంతమ్మ-దానెలు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, జైపాల్ రెడ్డి,సునీల్ రెడ్డి,ఉయ్యాల సుదర్శన్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించి, తక్షణమే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఉ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమస్యను గమనించి అత్యంత త్వరలోనే ప్రత్యేక నిధులు మంజూరు చేసి రహదారి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## తైబజార్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పరిశీలన



**మోత్కూరు, మార్చి 21 (వార్తా వేదిక సూర్య ):** మున్సిపల్ కేంద్రంలో అంగడి బజార్ లోని తైబజార్ కోసం సీసీ రోడ్డు ప్రక్కన ఖాళీ స్థలంలో మున్సిపల్ అధికారులు మొరం పోసి చదును చేస్తున్న పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, సోమ నర్సయ్యలు పరిశీలించారు. ఈ పనులు త్వరగా పూర్తిచేయాలని కమీషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ కే. సతీష్ కుమార్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను పూడ్చివేత



**మోత్కూరు, మార్చి 21 (వార్తా వేదిక సూర్య );** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పద్మావతి కాలనీ లో రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి తరుచుగా ప్రమాదాలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఇటీవల ఆ వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం ఆమె ఆ కాలనీలో మొరం పోయించి డోజర్ తో చదును (శుభ్రం) చేశారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సజ్జనం మనోహర్,ఎడ్ల ప్రవీణ్ ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బీసీలకు చోటు కల్పించడం పట్ల హర్షం. మోత్కూరు, మార్చి 21 (వార్తా వేదిక సూర్య); కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో బీసీలకు సముచిత స్థానం కల్పించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగసోము యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మోత్కూరులో పార్టీని నమ్ముకొని శ్రమిస్తున్న సీనియర్ నాయకులైన వంగాల సత్యనారాయణ ఆవిశెట్టి అవిలిమల్లు లకు సముచిత స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు.






చౌటుప్పల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్న ముస్లిం సోదరులు.

చౌటుప్పల్ మార్చి 21 వార్త వేదిక సూర్య




# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం. మున్సిపల్ చైర్మన్




**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 21 వార్త వేదిక సూర్య :** రంజాన్ పండగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఈద్గాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రధాన స్థలాల లో వందలాదిమంది ముస్లింలు ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా మత పెద్దలు అల్లా సూచించిన మార్గాన్ని సూత్రాలను తెలియజేస్తూ సమాజహితాన్ని కోరుతూ ప్రసంగించారు.

ప్రార్థనా స్థలాల వద్దకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులు సామాజికవేత్తలు చేరుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కుంభవ అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎమ్మార్వో జగన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, వివిధ పార్టీల కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యే సామేల్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జావేద్



**మోత్కూరు, మార్చి 21 (వార్తా వేదిక సూర్య ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎం.డి. జావేద్ శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ జావేద్ కు శాలువా కప్పి స్వీట్ తినిపించి జావేద్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## జంగారెడ్డి పల్లి లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు



**మహేశ్వరం మార్చ్ 21 వార్త వేదిక సూర్య:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పెల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులతో మీసాల బాలస్వామి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు అధ్వర్యంలో జంగారెడ్డి పల్లి గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్యథితులు రావుగాళ్ల బాబు మాదిగ ఎమ్మెస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు ఇతర కులాల పెద్దలతో పలు విషయలు చర్చించిన తర్వాత సమావేశాని ఉద్యేశించి మాట్లాడుతూ

గత సమత్సరం14 డిసెంబర్ 2025 నాడు జరిగిన స్థానిక సమస్థల (సర్పంచ్ ,వార్డు సభ్యుల ) ఎన్నికల్లో తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రావడం జరిగింది ఎస్సీ రిజర్వేషన్ స్థానం లో అదే గ్రామానికి చెందిన పసుల మల్లేష్ తండ్రి వెంకట్ రాములు అనే వ్యక్తి బీసీ దాసరి కులానికి చెందిన వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం వల్యదాసరి పేరు మీద ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం దొంగతనంగ తీసుకోవడం జరిగింది ఆ గ్రామంలో దాసరిలు గా వాల కుల వృత్తులల్లో గత కొన్ని దశాబ్దాల కాలంగ కొనసాగుతున్నారు, అయినా దళితుల రిజర్వేషన్ ల ను దోపిడీ చెయడానికి ఎస్సీ గా రూపు మార్చుకొని ప్రభుత్వని మోసం చేసిన ద్రోహులను గుర్తించి ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికెట్ ను రద్దు చేసి యావత్ దళితులకు న్యాయం చేయలని కోరారు, దాసరి లకు దళితులకు ఎటువంటి ససంబందాలు లేవు ఏ విషయంలో కూడా సమానత్వం లేదు కులం పేరుతో ఎటువంటి అవమానాలు కూడా ఏదురుకోలేదు కావున దళితుల కు అన్యాయం చేసిన వారిని గుర్తించి వారి కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని మండల తహసిల్దారు , ఆర్డిఓ ,డిస్ట్రిక్ట్ కలెక్టర్ , కు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎన్నేడ్ల చంద్రారెడ్డి ఎన్నేడ్ల నరసింహారెడ్డి, తిరుమణి రామస్వామి గౌడ్, తిరుమణి శ్రీనివాస్ గౌడ్, సప్పిడి సత్తయ్య

సప్పిడి రమేష్ కల్వకోలు శ్రీనివాసులు వనపర్తి వెంకటేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు పోతుగంటి కృష్ణ మాదిగ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి, తుడుం కిరణ్ మదిగ జిల్లా ఉపాధ్యక్షులు , పోతుగంటి శ్రీకాంత్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి , దర్పుల రామచంద్రయ్య మాదిగ జిల్లా నాయకులు , మీసాల రాములు ఉపాధ్యక్షుడు మీసాల మహేష్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెస్ ఎఫ్ శివ మీసాల మీసాల శివ,మీసాల ప్రదీప్రధాన కార్యదర్శి మీసాల పరమేష్లికార్యదర్శి మీసాల కృష్ణమీసాల బక్కయ్య మీసాల మైసయ్య సిరసనగండ్ల గిరి మాల సిరసనగండ్ల కృష్ణయ్య మాల సిరసనగండ్ల చెన్నయ్య మాల, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రంజాన్ వేడుకలు

**మోత్కూరు, మార్చి 21 (వార్తా వేదిక సూర్య ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రంలో శనివారం తెల్లవారుజామున నుంచే ముస్లింలు స్థానిక అంగడి బజార్ లో ఉన్నట్టువంటి మసీదుకు చిన్న, పెద్ద లేకుండా చేరుకొని భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆనవాయితీగా ఇక్కడే రంజాన్ వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్ ముస్లిం మత పెద్దలు మహ్మద్ అలీ, రఫీ, జమాల్, అన్వర్ పర్వేజ్ వహీద్, మహబూబ్ అలీ, షాకిరిద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.



## కొంపల్లిలో “హివాగ” లగ్జరీ బ్యూటీ క్లినిక్ ప్రారంభం

హైదరాబాద్ : దేశంలో బిగ్గెస్ట్ లగ్జరీ బ్యూటీ క్లినిక్‌గా ప్రసిద్ధిగాంచిన “హివాగ” కొత్త బ్రాంచ్ శనివారం కొంపల్లిలో ఘనంగా ప్రారంభమైంది. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో “హివాగ” ఫస్ట్ బ్రాంచ్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేశారు. ఇప్పుడు కొంపల్లిలో రెండో బ్రాంచ్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా “హివాగ”కు ఇది 8వ బ్రాంచ్ కావడం విశేషం. ఈ క్లినిక్ కు హరిత రెడ్డి సతి సీఈఓగా, రామ్ మోహన్ రెడ్డి సతి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్లినిక్ లో నిపుణులైన డెర్మటాలజిస్టుల ఆధ్వర్యంలో మెన్, వుమన్ కు ట్రీట్ మెంట్స్ అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా సీఈఓ హరితరెడ్డి సతి మాట్లాడుతూ.. హైదరాబాద్ లో మూడేళ్ల క్రితం ఫస్ట్ బ్రాంచ్‌ను గచ్చిబౌలిలో స్టార్ట్ చేశాం. ఇప్పుడు సెకండ్ బ్రాంచ్‌ను కొంపల్లిలో ప్రారంభించుకోవడం సంతోషం తోపాటు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మొత్తంగా ఇది తమ క్లినిక్‌కు 8వ బ్రాంచ్. “హివాగ” లగ్జరీ బ్యూటీ క్లినిక్ లో అన్ని రకాల స్కిన్, హెయిర్ ట్రీట్ మెంట్స్ ఆడ, మగవారికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిపుణులైన డెర్మటాలజిస్టుల ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.



## వ్యవసాయనామ సంవత్సరం అని ప్రకటించి , బడ్జెట్‌లో కోత పెట్టడం శోచనీయం

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్**

**యాదాద్రి భువనగిరి మార్చి 21 వార్తా వేదిక సూర్య :** తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ శనివారం పత్రికా ప్రకటన లో తెలిపారు. వ్యవసాయనామ సంవత్సరం అని ముఖ్యమంత్రి ప్రకటించి బడ్జెట్‌లో మాత్రం కోత విధించడం శోచనీయమని తెలంగాణ రైతు సంఘం ప్రకటించింది. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.23,179 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. గత సంవత్సరం 24వేల కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం తగ్గించారు. గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం “క్యూర్, ప్యూర్, రేర్” లక్ష్యాలుగా ప్రకటించి రేర్‌లో వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపుల ద్వారా వ్యవసాయోత్పత్తులు 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగినట్లు ప్రకటించారు. వ్యవసాయరంగం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1.11 లక్షల కోట్లు కాంట్రిబ్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, గ్రామ అధికారుల నియామకం లైసన్స్‌డ్ సర్వేయర్‌ల నియామకం ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ, భూ భారతి అమల్లో రెవెన్యూ కోర్టుల పునరుద్ధరణ, 11 అంశాల పహాణి పత్రికలో వాస్తవ సాగుదార్లు (కౌలు దార్లు) పేరు నమోదు, పంటల బోనస్, మ్యానిఫెస్టోలో ప్రకటించిన పంటల కనీస మద్ధతు ధరల నిర్ణయంకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు లేవు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల వల్ల రాష్ట్ర అవసరాల మేరకు ఉత్పత్తి చేయడానికి తగిన ప్రణాళిక లేదు. హార్టికల్చర్ శాఖ 2 దశాబ్దాలుగా 12 లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నారు. ప్రత్యేకించి నల్లగొండ జిల్లాలోనే 4.5 లక్షల ఎకరాలలో బత్తాయి పంటలు వేయగా ప్రస్తుతం మొత్తం రాష్ట్రంలో 4లక్షల ఎకరాలకు తగ్గింది. వ్యవసాయ దిగుమతుల ద్వారా రైతులు నష్టపోతున్నారు. పత్తి, వరి పంటలను మాత్రమే మద్ధతు ధరల ఆధారితంగా సాగు చేస్తున్నారు. ఆ రైతులకు కూడా కనీస మద్ధతు ధరలు అమలుకావడం లేదు. భూ భారతి అమలు చేయడం వల్ల కౌలు దార్లకు ఆర్థిక రక్షణ లేకపోవడంతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ఒక వైపున వ్యవసాయాభివృద్ధి అంటూ మరో వైపున యేటా 460 మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రుణ ప్రణాళిక అమలు జరగడంలేదు. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్లు పంటల రుణ ప్రణాళిక తయారు చేయకపోగా, రాష్ట్ర రుణ ప్రణాళిక అమలు జరపడంలేదు.



ప్రభుత్వ ప్రకటనలకు, లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో వ్యవసాయ రంగంలో మాంద్యం పెరుగుతుంది. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయరంగం బీమా సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, మార్కెట్ జోక్యం పథకం కింద నిధుల కేటాయింపు లేదు. పాల ఉత్పత్తి దార్లకు లీటరుకు రూ.5 ప్రోత్సాహకం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి బడ్జెట్ నిధులు కేటాయించలేదు. అందుకు అనుగుణంగా బడ్జెట్‌ను సవరించాలని, కనీసం బడ్జెట్‌లో 6శాతం నిధులు వ్యవసాయ రంగానికి కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**